క్లుప్తంగా

జనం మెచ్చిన నేత సీఎం జగన్

దాచేపల్లి : జనం మెచ్చిన నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం రాత్రి గామాలపాడులో జరిగాయి. పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ని ఎమ్మెల్సీ కట్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ నెరవేర్చారని, సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య, సర్పంచ్ జంగా సురేష్, మాజీ ఎంపీపీ భూషణం చెన్నయ్య, ఎంపీటీసీ షేక్ ఆదాం సాహెబ్, కౌన్సిలర్ షేక్ షరీఫ్, నాయకులు చాప శేషయ్య, గద్దల వేదమణి పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



దాచేపల్లి : పుస్తకం చదవటం ద్వారా విజ్ఞానం పెరుగుతుందని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముత్యాలంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గ్రంథాలయానికి రూ.40వేలు విలువ చేసే పుస్తకాలను ఎస్ఆర్ఐవీఏ సంస్థ ద్వారా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, ఈ పుస్తకాలు చదవటం ద్వారా మనిషి ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నెమలికొండ వెంకటచారి, ఎంపీటీసీ వెంకటనాగయ్య, ఈసరాజుల శ్రీనివాసరావు, సభ్యులు ప్రసాద్, ప్రముఖ కవి కొసూరి రవికుమార్, ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రరావు పాల్గొన్నారు.

ఏపీఎన్‌జీవో తాలుకా అధ్యక్షుడిగా పట్టాభి

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల ఏపీఎన్‌జీవో తాలుకా నూతన కార్యవర్గ సభ్యులను గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్‌లు పాల్గొన్నారు. సంఘం అధ్యక్షునిగా పట్టాభి, కార్యదర్శిగా అప్పారావు, కోశాధికారిగా సాగర్, సహ అధ్యక్షురాలుగా రామ గురవమ్మ, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ రావు, శ్రీనివాసరావు, సైదిరెడ్డి, ఉమెన్ వింగ్స్ సెక్రటరీగా భారతి, సంయుక్త కార్యదర్శులుగా శాంతమ్మ, శ్రీనివాసరావు, రవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వివిధ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు, మాచవరం, పిడుగురాళ్ల, దాచేపల్లి మండలాల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఇరువురి మృతి



మాచర్ల రూరల్: ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురు మృతి చెందిన ఘటన మండలంలోని భైరవునిపాడు గ్రామ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పశువేముల గ్రామానికి చెందిన పండ్ల శ్రీనివాసరావు (30) మాచర్ల నుంచి పశువేములకు వెళ్తుండగా భైరవునిపాడు గ్రామ శివారులో సాగర్ నుంచి మాచర్లకు వెళ్తున్న దేశాటి దొరబాబు (23) ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో ఇరువురు తీవ్రంగా గాయపడగా వారిని 108లో మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా పండ్ల శ్రీనివాసరావు చికిత్స అందిస్తుండగానే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన దొరబాబును నరసరావుపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు విజయపురిసౌత్ ఎస్ఐ అనిల్‌కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



మాచర్ల రూరల్: ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని కంభంపాడు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. రెంటచింతల మండలం జెట్టిపాలెం గ్రామానికి చెందిన గుమ్మళ్ళ నాగమ్మ (70) వారి బంధువుకు చెందిన ద్విచక్ర వాహనంపై మాచర్లకు వెళ్తుండగా కంభంపాడు గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో నాగమ్మకు తీవ్ర గాయాలు కావటంతో మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించటంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

22 నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ముప్పాళ్ళ: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లోను ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పీ పుట్టారెడ్డి గురువారం తెలిపారు. 22న కుందురువారిపాలెం, గోళ్ళపాడు, 23న ముప్పాళ్ళ, లంకెలకూరపాడు, 24న నార్నెపాడు, పలుదేవర్లపాడు, 25న బొల్లవరం, చాగంటివారిపాలెం, 26న దమ్మాలపాడు, తురకపాలెం, 27న మాదల, రుద్రవరం, 28న తొండపి, ఇరుకుపాలెం గ్రామాల్లో జరుగుతాయన్నారు.

సంబరంగా జగనన్న జన్మదినోత్సవం

కారెంపూడి: ప్రియతమ జననేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను అభిమానులు పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జెండా చెట్టు వద్ద జెడ్పీటీసీ షేక్ షఫీ, పార్టీ అభిమానులు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి హారతులిచ్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపీటీసీలు ఆరీఫ్, యేసోబు తదితరులు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక వైఎస్సార్ విగ్రహం సెంటర్‌లో మండల, పట్టణ పార్టీల ఆధ్వర్యంలో జగనన్న జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జగనన్నకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, ఎంపీపీ శారదాశ్రీనివాస రెడ్డి, వైస్ ఎంపీపీ అల్లయ్యసావిత్రి, సర్పంచ్ ప్రమీలాభాయితేజానాయక్, మండల పార్టీ కార్యదర్శి రామిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే కాచవరం గ్రామంలో పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకను వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కేక కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. పోతురాజు గుట్టలో పెల్లూరి బిక్షం తదితర నాయకులు కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఇనుపరాజుపల్లె, రెడ్డిపాలెం, చినగార్లపాడు, గాదెవారిపల్లె, లక్ష్మీపురం, మిరియాల, చినకొదమగుండ్ల గ్రామాలలో గురువారం సాయంత్రం ఆ గ్రామాల పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జగనన్న పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ నాయకుడు అల్లు వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వడియరాజుల బజారులో..

కారెంపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ సంబరాలు కారెంపూడిలో గురువారం రాత్రి అంబరాన్నంటాయి. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి పార్టీ కేడర్ సంబరాలు చేసుకున్నాయి. ఇదిలా ఉంటే వడియరాజుల బజారులో భారీ కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరం చేసుకున్నారు.



జననేత జన్మదిన వేడుకలలో జెడ్పీటీసీ షఫీ తదితరులు



మాచవరంలో కేకు కోస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాపిరెడ్డి కుంటలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రెంటచింతలలోని వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ నేతలు

కొమెర పిచ్చెయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఒప్పిచర్ల గ్రామంలో కూడా జగనన్న జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

మాచవరంలో...

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అధినేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాచవరం మండపాల సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు పంచి పెట్టారు. మోర్జంపాడు, మాచవరం, వేమవరం, పిల్లుట్ల, మల్లవోలు, గంగిరెడ్డిపాలెం, చెన్నాయపాలెం, తురకపాలెం, తదితర గ్రామాల్లో కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పిన్నెల్లిలో యూత్ ఆధ్వర్యంలో డీజేతో ఊరేగింపు నిర్వహించారు. పలు చోట్ల పులిహోర పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే షైదా, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అల్లాభక్షు, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారావు, జానీ, కొండలు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...

వెల్దుర్తి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పాపిరెడ్డికుంట తండాలో మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మంల ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతా ఆదినారాయణ, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ కంపసాటి శివయ్య, ఎంపీటీసీ రమావత్ బాలునాయక్, చిన్ని నాయక్, లింగాల రాఘవాచారి, సబ్బసాని కోటిరెడ్డి, తోట ఆంజనేయులు, నాగరాజు, బాణావత్ శ్రీను నాయక్, పోలకం వెంకటనారాయణ, మంత్రునాయక్ పాల్గొన్నారు.

దాచేపల్లిలో...

దాచేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి కట్ చేశారు. స్థానిక లైబ్రరీ సెంటర్‌లో భారీ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. నగర పంచాయతీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణా, షేక్ సుభానీ, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, సర్పంచ్‌లు కూసం నాగిరెడ్డి, జంగా సురేష్, వినుకొండ కోటేశ్వరరావు, భూక్యా కొండ నాయక్, నాయకులు తిరుపతిరెడ్డి, వేదమణి, సైసావలి, జానీ, జంపాలరెడ్డి, శ్రీనివాసరావు, బుజ్జి, శ్రీరాములు, వెంగళరెడ్డి, పద్మావతి, నరసింహారెడ్డి, సైదా తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతలలో...

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ కాంశ్య విగ్రహం వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో నేతలు సీఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని 51 కేజీల కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేసి మాట్లాడారు. సంక్షేమ ప్రదాతకు అండగా ఉండి 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పేర్ల చౌడమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ, పార్టీ జిల్లా కార్యదర్శి పల్లెర్ల రాంబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎస్.భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్‌రెడ్డి, దుర్గి మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వర రెడ్డి, పార్టీ నేతలు పోట్ల ముత్తయ్య, కృష్ణారెడ్డి, రామయ్య, కోటిరెడ్డి, ముత్తయ్య, ప్రతాప్ రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, సీతా రామిరెడ్డి, నాగేశ్వరరావు, ఇన్నారెడ్డి, మర్రెడ్డి, పాపిరెడ్డి, తిరుపతిరావు, సంసోన్ తదితరులున్నారు.

చరిత్ర సృష్టించిన ప్రజానేత సీఎం వైఎస్ జగన్

పిడుగురాళ్ల: చరిత్ర సృష్టించిన ప్రజానేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి మహిళా నాయకురాలు మాసాబికి తినిపించి నాయకులందరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 సంవత్సరాల వయస్సులోనే పార్టీని స్థాపించి అఖండ మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గెలుపొంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా నిలబడటం గొప్ప విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రూపురేఖలను మార్చి ఓ కొత్త సుపరిపాలనను ప్రజలకు అందించటంతోపాటు ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తెచ్చిన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురజాల నియోజకవర్గంలోనే సుమారు రూ.3,500 కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కన్వీనర్‌లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, ఎస్సీసెల్ పట్టణ కన్వీనర్ కాలే మాణిక్యరావు, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, బీసీసెల్ అధ్యక్షులు కందులూరి శివయ్య, మహిళా నాయకురాలు మాసాబి, బీసీ నాయకులు కుందుర్తి గురవాచారి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, సీనియర్ నాయకులు వర్లా రత్నం, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, కత్తెరపు రామ్ గోపాల్‌రెడ్డి, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, షేక్ జానిబాబు, కౌన్సిలర్లు అజ్మీర శారదా, షేక్ అబ్దుల్లా, జూలకంటి శ్రీనివాసరావు, షేక్ సైదావలి, బాలరాజు, మైనార్టీ సెల్ కన్వీనర్ బచ్చేమేస్త్రీ, వున్నం శ్రీనివాసరావు, వైస్ఎంపీపీ సాతులూరి బాబు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు శెట్టిపల్లి పూర్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ స్వామి, కృష్ణ, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సచివాలయ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి

37 ఏళ్లలో చేయలేనిది 37 నెలల్లో చేసాం

పిడుగురాళ్ల: గత 37 ఏళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం చేయలేని అభివృద్ధి కేవలం 37 నెలల్లో కరాలపాడు గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపించామని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరాలపాడు గ్రామంలో గురువారం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రంతోపాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎమ్మెల్యే కాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ఏమి చేసిందో, గత టీడీపీ ప్రభుత్వం ఏమి చేసిందో ఒక్కసారి గమనించాలని కోరారు.

- నవరత్నాల ద్వారా కరాలపాడు గ్రామానికి రూ.36 కోట్ల లబ్ధి చేకూరింది. ఒక్కొక్క ఇంటికి సుమారు రూ.2లక్షలు అందిందన్నారు. గ్రామంలో నూతన హైస్కూల్‌ను నాడు–నేడు ద్వారా నిర్మిస్తున్నాం, ఉన్న పాఠశాలలో మరిన్ని సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు.
- గ్రామంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, హిందూ కమ్యూనిటీ హాల్, ముస్లింలకు షాదీఖానా నిర్మించటం జరిగిందన్నారు. షాదీఖానా కోసం అదనంగా మరో రూ.25 లక్షల నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.
- నేడు సచివాలయం నిర్మించటం జరిగింది, గతంలో పిడుగురాళ్ల పట్టణానికి రావాల్సిన దుస్థితి ఉండేది, అదిలేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. కరాలపాడుతో తమకు అనుబంధం మూడు తరాల నుంచి ఉందన్నారు. అనంతరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

కరాలపాడు సచివాలయంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కేక్ కట్‌చేసి నాయకులకు తినిపించారు. ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హాజరైన నాయకులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ అనసూర్యవెంకటేశ్వరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, సర్పంచ్ చల్లా శివారెడ్డి, గడ్డం వలి, సొసైటీ అధ్యక్షులు నంబూరి పుల్లారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తార్ సీతరామిరెడ్డి, మాజీ ఎంపీపీ కోటేశ్వరరావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ గురవారెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ వెంకటస్వామి, మండల జేసీఎస్ కన్వీనర్ యల్లారెడ్డి, గ్రామ కన్వీనర్ అబ్దుల్లా, శ్రీను, రంగారెడ్డి, బిల్లా, గున్నంరెడ్డి రమణారెడ్డి, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వెంగళరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ దావీదు, సీతరామిరెడ్డి, సూరారెడ్డి, గురవారెడ్డి, ఎస్సీ నాయకులు ముసలయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు



ప్రభుత్వాసుపత్రిలోకేక్ కట్ చేస్తున్న దృశ్యం

మాచర్ల: అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను మొదటి స్థానంలో నిలుపుతుందని, అలాంటి ఆదర్శవంతమైన సీఎం జగనన్న పుట్టినరోజు వేడుకలు జరుపుకోవటం ఎంతో ఆనందకరమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను పీఆర్కే, పీవీఆర్‌లు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నవరత్నాల ద్వారా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, కౌన్సిలర్లు గట్ల కోటిరెడ్డి, జగన్నాథం శివయ్య, రామాంజనేయరెడ్డి, అనంతరావమ్మ, శ్రీనివాస్, సంతోష్, సుందరరావు, పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీను, జిల్లా కార్యదర్శి టౌన్ వీరారెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పలపాటి జాని, బూదాల మరియమ్మ, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోపిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, మేకల కోటిరెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ చిన్నా, నల్ల వెంకటరెడ్డి, షేక్ సుభాని, కరిముల్లా, షేక్ మస్తాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదినారాయణ, కందుకూరి రత్నరాజు, పవన్ తదితరులున్నారు.

ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం

సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 100 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేయటం ఎంతో అభినందనీయమని వారు అన్నారు. ప్రతి ఒక్కరికీ పండ్లు, రొట్టెలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆయా మండల నాయకులు, కౌన్సిలర్లు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

క్రైస్తవుల అభివృద్ధికి సీఎం జగన్ కృషి వెనలేనిది

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి పేదవాడిని ఆదుకోవటంతో పాటు క్రైస్తవుల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న సీఎం జగన్ బాటలోనే తాను నడుస్తానని నియోజకవర్గంలోని ప్రతి క్రైస్తవ కుటుంబానికి మేలు చేయటమే లక్ష్యంగా ముందుకెళ్తానని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 18, 20 వార్డులలో నూతనంగా సొంత నిధులతో నిర్మించిన బాప్టిస్టు చర్చి ఆవరణలోని కమ్యూనిటీ హాలును వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ కుటుంబం ఎప్పుడూ క్రైస్తవుల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు.


ఇప్పటికే 200 మంది పాస్టర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించి వారు గృహాలు నిర్మించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాప్టిస్టు చర్చి కమ్యూనిటీ హాలు రూ.60లక్షలతో నిర్మాణం చేసి క్రిస్మస్ సందర్భంగా బహుమతిగా అందించానన్నారు. రాబోయే రోజుల్లో బాప్టిస్టు చర్చికి మరో రూ.30లక్షల నిధులు కేటాయించి క్రైస్తవ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి నియోజకవర్గంలోని 500 మంది పాస్టర్లకు నూతన దుస్తులు, స్వీట్ ప్యాకెట్లు, బహుమతులను అందజేశారు. అనంతరం పీఆర్కే, పీవీఆర్‌ల ఆధ్వర్యంలో 5వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, చర్చి పాస్టర్లు చాట్ల ఐజయ్య, డొక్కా రవికుమార్, కౌన్సిలర్లు మాచర్ల సుందరరావు, మందా సంతోష్, వేల్పుల గురవయ్య, గెల్లిపోగు జగన్‌మోహన్, అల్లి జీవన్, కార్పొరేషన్ డైరెక్టర్లు బూదాల మరియమ్మ, జాని, చర్చి పెద్దలు నాగేశ్వరరావు, రామారావు, పవన్, జాన్, పెద్ద ఏసోబు, మోహన్, దేవానంద్, విజయభాస్కర్, పెద్ద కోటి, చిన కోటి, నాగేశ్వరరావు, సత్యం తదితరులున్నారు.



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్

అగ్ని ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్




పిడుగురాళ్ల: అగ్నిమాపక ప్రమాదాల నివారణపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని పల్నాడు జిల్లా అగ్నిపమాక అధికారి ఎస్.శ్రీధర్ అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న అగ్నిమాపక కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాన్యువల్ పిరియాడికల్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం సంవత్సరానికి ఒకసారి జరుగుతుందన్నారు. ఇందులో ప్రధానంగా అగ్నిమాపక సిబ్బంది ఫిట్‌నెస్‌తోపాటు వారు ఏడాదిపాటు నిర్వహించిన రికార్డులను పరిశీలించటం జరుగుతుందన్నారు. ముందుగా అగ్నిమాపక సిబ్బందితో డ్రిల్ నిర్వహించి ఫిట్‌నెస్ తెలుసుకొన్నారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల అగ్నిమాపక అధికారి కె. శ్రీనివాసరావు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఐఐటీ కాన్పూర్‌కు 75త్యాళ్ళూరు హైస్కూల్ పీజీటీలు

పెదకూరపాడు: మండల పరిధిలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పీజీటీలుగా పనిచేస్తున్న ఎస్.కె.బాజీ ఖాన్, బి.వెంకటరమణ ఐఐటీ కాన్పూర్ నిర్వహిస్తున్న నతీ కార్యక్రమంలో ఐఐటీ, నీట్, జెఈఈ మెటీరియల్, వీడియోలకు తెలుగు అనువాదకులుగా ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పదకొండు మంది ఎంపిక కాగా అందులో 75త్యాళ్ళూరు నుంచి వీరు ఎంపిక కావడం విశేషమన్నారు. అత్యుత్తమ ప్రతిభతోఎంపికై న ఉపాధ్యాయులను, పీసీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత



దాచేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లు గురువారం పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుకుంటున్న 270మంది విద్యార్థులకు ఈ ట్యాబ్‌లు అందించారు. మండలంలోని గామాలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జెడ్పీటీసీలు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, జంగా వెంకటకోటయ్య, సర్పంచ్ జంగా సురేష్, ఎంపీడీవో శోభారాణి, ఎంఈవో పినాకపాణి ట్యాబ్‌లు అందజేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, ఎస్ఎంసీ చైర్మన్ షేక్ సైసావలి, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ తదితరులు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాలు విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు.

పిచ్చి కుక్క కరచి వ్యక్తి మృతి

కారెంపూడి: పిచ్చి కుక్క కరిస్తే యాంటీరేబిస్ వ్యాక్సిన్ చేయించుకుని తగ్గిపోతుందని మిన్న కున్న వ్యక్తి 15 రోజుల తర్వాత మృత్యువాత పడిన ఘటన కారెంపూడి గనిగుంతల కాలనీలో చోటుచేసుకుంది. రిక్షా కార్మికుడు దాసరి కొండ గత 15 రోజుల క్రితం గేదెను తోలుకురావడానికి పొలం వెళ్లాడు. కంప చెట్లనుంచి వచ్చిన పిచ్చి కుక్క కొండ ముఖం, చేతులపై కరిచింది. దీంతో కారెంపూడిలో మూడు డోసులు యాంటీరేబిస్ వ్యాక్సిన్ వేయించుకున్నాడు. బుధవారం సాయంత్రం వరకు అందరితో మాట్లాడుతున్న ఆయన రాత్రి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో నరసరావుపేటలోని ప్రైవేటు హాస్పటల్‌కు అక్కడ నుంచి జీజీహెచ్‌కు అక్కడ నుంచి మరో ప్రైవేటు హాస్పటల్‌కు తరలించినా ఫలితం దక్కలేదు. గురువారం రాత్రి కొండ (48) ప్రాణాలు విడిచాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులున్నారు.

పౌష్టికాహారం అందజేత

పిడుగురాళ్ల: పిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పిడుగురాళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో అనారోగ్యంతో ఉన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని గురువారం అందజేశారు. వైఆర్‌జీకేఆర్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పౌష్టికాహారం అందించటంలో తన సహాయ, సహకారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారిణి కె.ప్రభావతి, వైఆర్‌జీకేఆర్ జిల్లా నాయకులు జె.వినీలా, సీఎఫ్ షేక్ జాన్‌బి పాల్గొన్నారు.